

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా


Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 238 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం, 28, జులై 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# ఆర్టీఐ వినతుల్లో.. అక్రమాలు!

- తప్పుడు వినతి పత్రాలతో ఆర్టిఐ శాఖను అవమాన పరుస్తున్నారు.
- గుర్తుతెలియని పేర్లతో సమాచారం అడుగుతున్నారు.
- నిజాయితీపరులైతే వ్యక్తిగత అడ్రస్ ఎందుకు దాస్తున్నారు.
- అవినీతిపరులే ఆర్టిఐ అడగడం వికారంగా ఉంది.
- సమాచార హక్కు వినతి పత్రానికి ఆధార్ లింకు జత చేయాలి.
- అవినీతిపరుల ఆధారాలన్నీ మాయం చేస్తున్నారు.
- ప్రజా సమక్షంలో ఉంచాల్సిన ఆధారాల్ని కప్పిపుచ్చుతున్నారు.
- సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగపరిస్తే క్రిమినల్ కేసులు పెట్టాలి.
- ప్రభుత్వ శాఖలు అవినీతిపరుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- సమాచార సేకరణ సమాచార వినతిపత్రంపై ఆధారపడి ఉంటుంది. • డాక్టర్ బరిగెల శివ

ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకతను పెంపొందించేందుకు రూపొందించిన సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టాన్ని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని డాక్టర్ బరిగెల శివ ఆరోపించారు. తప్పుడు పేర్లు, అసంపూర్ణ చిరునామాలు, గుర్తు తెలియని వివరాలతో వినతులు సమర్పించడం వల్ల చట్టం ప్రతిష్ఠ దెబ్బతింటోందన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేయాలని ఆయన సూచించారు. అవినీతిని వెలికితీసేందుకు ఆర్టీఐ శక్తివంతమైన ఆయుధమని, అదే సమయంలో దుర్వినియోగం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ శాఖలు అప్రమత్తంగా వ్యవహరించి నకిలీ వినతులను గుర్తించాలని సూచించారు. సమాచార హక్కు చట్టాన్ని రక్షించడం ప్రభుత్వం మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఆర్టీఐపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నిజాయితీతో వినియోగించినప్పుడే సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి మరింత బలాన్ని చేకూరుస్తుందని తెలిపారు. - హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2



Application Fee: Rs 10/-

FORM 'A'

Form of Application for Seeking Information Under the Right to Information Act, 2005

RTI Application No. ____________

Date of Receipt ____________

(For official use)

To

The Central Public Information Officer,

____________

____________

1. Full Name of the Applicant (in capital letters) : ____________
2. Complete Address (in capital letters) : ____________

____________

Distt. ________ State ________

Telephone Nos.

Office : ________ Residence: ________ Mobile: ________

Fax : ________ E-mail Address: ________

3. Whether belong to BPL category : Yes/ No ________

(If yes, please attach a copy of the BPL certificate, etc. Fees are exempted for citizens belonging to BPL category)

4. Details of Application Fee (Demand draft/ pay orders/ IPOs should be drawn in favor of ICAR-Unit, DCFR payable at Bhimtal):

| Cash Receipt/ DD/ IPO/ Bankers Cheque No. | Date | Name of the issuing Bank/ Authority | Amount (in Rs.) |
|---|---|---|---|
| | | | |

5. Particulars of Information require : (Please enclosed separate sheet, if required)

6. How the applicant would like his information to be sent (Please tick) :

a) By Post b) By E-mail c) By Fax d) To be collected by Person

DECLARATION

This is to certify that I, ____________ Son/ Daughter/ Wife of ____________, am a citizen of India. Further, I state that the information sought does not fall within the restrictions contained in Section 8 and 9 of the RTI Act, 2005 and to the best of my knowledge it pertains to your office.

Date & Place:

Signature of Applicant

డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను కఠినంగా శిక్షించాలి


అప్పట్లో గ్లోబరీనాపై చర్యలు తీసుకోకపోవడంతో సమస్య

గ్లోబరీనా అక్రమాలు సీబీఎస్ఈకీ విస్తరించాయి

కేసీఆర్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు

ఇకనుంచి సకాలంలో ఫీజుల చెల్లింపునకు చర్యలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి




2

## హామీల అమలులో కమిటీలదే కీలక పాత్ర

హామీలు అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత వారితే

హామీల అమలు కమిటీల సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్



2

## రాజీనామాకు ముందు...ధర్మేంద్ర శాఖ మార్పు

**ఊహాగానాలు తోసిపుచ్చిన బిజెపి ప్రతినిధి**

న్యూఢిల్లీ : కేంద్ర మాజీ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ముందు శాఖను మారుస్తారని అనేక వార్తలు, ఊహా గానాలు వచ్చాయి. ముఖ్యంగా ఆయనను మరోశాఖకు మార్చాలని ప్రభుత్వం ప్రతిపా దించిందని, దానిని కాక్రోచ్ జనతా పార్టీ తిరస్కరించడంతోనే ఆయన రాజీనామా చేయాల్సి వచ్చిందని ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తలను భాజపా ఖండించింది. అవి పూర్తిగా నిరాధారమైనవని, కల్పితమై నవని పేర్కొంది. ఈ అంశంపై భాజపా అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో మీడియాతో మాట్లాడు తూ.. ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు కొందరు ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నమే ఇది అని అన్నారు. ప్రధాన్ మంత్రిత్వ శాఖ మారుస్తామన్న ప్రతిపాదనేదీ కేంద్రం చేయ లేదని తెలిపారు. ఇవన్నీ నిరాధార కథనాలేనని కొట్టిపారేశారు. కేవలం సంచలనాల కోసం ఇలాంటి అసత్య వార్తలను వ్యాప్తి చేయవద్దని హితవు పలికారు. నీట్ పేపర్‌లీక్‌పై ఆందో ళనల నేపథ్యంలో జులై 25న ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

## జూబ్లీహిల్స్ సీఐ శ్రీనివాసులు రెడ్డి సస్పెండ్

**హైద్రాబాద్, 28 జూలై 2026(జై భీమ్ న్యూస్)**




జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాసులు రెడ్డిని సస్పెండ్ చేస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఓ మహిళ చేసిన ఫిర్యాదుపై శాఖాపరంగా నిర్వహించిన విచారణలో ప్రాథమికంగా ఆరోపణలకు ఆధారాలు లభించిన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం. ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మహిళతో సీఐ శ్రీనివాసులు రెడ్డి అనుచిత సంబంధం పెట్టుకుని ఆమెను లైంగికంగా దోపిడీ చేసినట్లు విచారణలో తేలినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా మహిళకు సంబంధించిన వ్యక్తిగత వీడియోలను అడ్డం పెట్టుకుని డబ్బులు వసూలు చేసినట్లు కూడా పోలీసులు గుర్తించినట్లు సమాచారం. విచారణలో భాగంగా సీఐ శ్రీనివాసులు రెడ్డి, బాధిత మహిళ కొంతకాలం పాటు ఒకే ఇంట్లో కలిసి నివసించినట్లు వెల్లడైనట్లు తెలిసింది. అనంతరం మహిళను తన నుంచి దూరం చేసేందుకు ఆయన పలు ప్రయత్నాలు చేసినట్లు కూడా దర్యాప్తులో బయటపడినట్లు సమాచారం. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసు ఉన్నతాధికారులు సీఐ శ్రీనివాసులు రెడ్డిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఘటనపై శాఖాపరమైన విచారణతో పాటు అవసరమైన చట్టపరమైన చర్యలు కూడా కొనసాగుతున్నట్లు సమాచారం.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# హామీల అమలులో కమిటీలదే కీలక పాత్ర

**హామీలు అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత వారితే**
**హామీల అమలు కమిటీల సమావేశంలో స్పీకర్ ప్రసాద్ కుమార్**



**హైదరాబాద్,జూలై28(జై భీమ్ న్యూస్):**

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ హామీల అమలు కమిటీల పాత్ర చాలా గొప్పదని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శాసనసభ సమావేశాల సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విదంగా చూడాల్సిన బాధ్యత హామీల కమిటీదని అన్నారు. ఆవిధంగా పనిచేయాలని సూచిస్తున్నాను. నియామాల కమిటీ శాసనసభ సక్రమమైన, సమర్ధవంతమైన ,ప్రజాస్వామ్య బద్ధమైన నిర్వాహణలో అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తుందన్నారు. శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో మంగళవారం శాసనసభ ప్రభుత్వ హామీల అమలు కమిటీ , శాసనసభ యొక్క నియమాల కమిటీ , శాసనసభ యొక్క నైతిక విలువల కమిటీల ప్రారంభ సమావేశం జరిగింది. శాసన సభాపతిగడ్డం ప్రసాద్ కుమార్ , శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసనసభ హామీల అమలు కమిటీ చైర్మన్ పటోళ్ల సంజీవరెడ్డి, సభ్యులు జె. అనిరుధ్ రెడ్డి, జారే ఆదినారాయణలు హాజరయ్యారు. రూల్స్ కమిటీ సమావేశానికి కమిటీ సభ్యులు దానం నాగేందర్, తూడి మెఘారెడ్డి, భూక్యా మురళి నాయక్, హాజరయ్యారు. శాసనసభ నైతిక విలువల కమిటీ చైర్మన్ రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ,కౌన్సిల్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి పాల్గొన్నారు. శాసనసభ చట్టాల ద్వారానే కాకుండా ఆ చట్టాలను రూపొందించే సభ్యుల ప్రవర్తన, నిబద్ధత మరియు వ్యవహార శైలి ద్వారా కూడా అంచనా వేయబడుతుందని స్పీకర్ అన్నారు. ప్రజల విశ్వాసాన్ని పరిరక్షించడం మరియు ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల నమ్మకాన్ని బలోపేతం చేయడం అనే ఉద్యేశ్యంతోనే ప్రపంచ వ్యాప్తంగా పార్లమెంటరీ వ్యవస్థలో నైతిక విలువల కమిటీ అనే వ్యవస్థ అభివృద్ధి చెందింది. రాగద్వేషాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా కమిటీలు పనిచేయాలి. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ...శాసనసభలో సభ్యులకు మొదటిగా ఇచ్చేది రూల్స్ బుక్, దానికి అనుగుణంగా స్పీకర్ శాసనసభను నడుపుతారని అన్నారు. గత ప్రభుత్వంలో రూల్స్ బుక్ ను మార్చివేశారు. శాసనసభను సమర్ధవంతంగా నడపడానికి కమిటీ అధ్యక్షులు, సభ్యులు కలిసి నూతన నిబంధనలతో రూల్స్ బుక్ ను రూపొందించాలి. శాసనసభ కమిటీలు ఇతర రాష్ట్రాలలో కూడా స్టడీ టూర్ చేసి ఆయా రాష్ట్రాల శాసనసభలలో అమలవుతున్న నిబంధనలను పరిశీలించాలి, వారి సలహాలు తీసుకోవాలని నా సూచన అని అన్నారు. సభలో నియమాలను పాటించే విదంగా చూడడంతో పాటుగా, సభ హుందాతనాన్ని కాపాడడంలో విలువల కమిటీది కీలక పాత్ర అన్నారు. కమిటీ నిర్ణయాలు పారదర్శకంగా ఉంటూ తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా ఉండే విదంగా ఎథిక్స్ కమిటీ సూచనలు ఉండాలన్నారు. కమిటీల చైర్మన్లు మాట్లాడుతూ... శాసనసభ మాపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ సభ గౌరవాన్ని పెంచుతామని తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్**



**హైదరాబాద్,జూలై28(జై భీమ్ న్యూస్):**

రాబోయే రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని కేంద్ర వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు, వ్యవసాయ ప్రత్యామ్నాయ ప్రణాళిక, వనమహోత్సవం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్.పీ లతో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఐదు, ఆరు జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదు కాగా 26 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందన్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యామ్నాయ ప్రణాళికలో భాగంగా జిల్లాల్లో విత్తన మేళాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల విషయంలో ఏవిధమైన సహాయం కావాలన్నా అందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని సిఎస్ తెలిపారు. కాగా, రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో విస్తృత స్థాయిలో కురుస్తాయన్న భారత వాతావరణ శాఖ తాజా సూచనల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు.ప్రధానంగా, వివిధ శాఖలతో సమన్వయంతో పని చేయాలన్నారు. భద్రాచలం, ములుగు, నిర్మల్ జిల్లాలలో ఎన్డిఆర్ఎఫ్ ఈ బృందాలను అందుబాటులో ఉంచామన్నారు. హైదరాబాద్, ఇతర ప్రధాన కేంద్రాల్లో ఉన్న ఎన్డిఆర్ఎఫ్ బృందాలను కూడా అవసరం ఉన్న చోటుకు తరలిస్తామన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, కార్యదర్శులు దాసరి హరిచందన, సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు వినతి పత్రాలతో ఆర్టిఐ శాఖను అవమాన పరుస్తున్నారు

**గుర్తుతెలియని పేర్లతో సమాచారం అడుగుతున్నారు.**
**నిజాయితీపరులైతే వ్యక్తిగత అడ్రస్ ఎందుకు దాస్తున్నారు.**
**అవినీతిపరులే ఆర్టిఐ అడగడం వికారంగా ఉంది.**
**సమాచార హక్కు వినతి పత్రానికి ఆధార్ లింకు జత చేయాలి.**
**అవినీతిపరుల ఆధారాలన్నీ మాయం చేస్తున్నారు.**
**ప్రజా సమక్షంలో ఉంచాల్సిన ఆధారాల్ని కప్పిపుచ్చుతున్నారు.**
**సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగపరిస్తే క్రిమినల్ కేసులు పెట్టాలి.**
**ప్రభుత్వ శాఖలు అవినీతిపరుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.**
**సమాచార సేకరణ సమాచార వినతిపత్రంపై ఆధారపడి ఉంటుంది.**
**డాక్టర్ బరిగెల శివ**



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగపరచుకోవడం కోసం నిజాయితీని పాటించాలని డాక్టర్ల బరిగెల శివ పేర్కొన్నారు.సామాన్యుని హక్కులను రక్షించుకోవడం కోసం ఏర్పాటు చేయబడిన సమాచార హక్కు చట్టం దుర్వినియోగ పరచబడుతుందని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయన్నారు.ప్రజాక్షేత్రంలో పొందు పరచబడాల్సిన సమాచారం రహస్యంగాను గోప్యంగాను కనుమరుగు చేయబడుతూ ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాలను పట్టిపీడిస్తున్న అవినీతి దోపిడిని అంతరించడం కోసం సమాచార హక్కు చట్టం పూర్తిస్థాయిలో ఉపయోగకరంగా నిలుస్తుందని భావిస్తున్నామన్నారు.సమాచార హక్కు చట్టం ఉపయోగకరం దినదినానికి తప్పు దారి పడుతుందని ఎవరైతే ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నారో, అక్రమాలకు పాల్పడుతున్నారో ప్రభుత్వ సొమ్మును అకారణంగా దోచుకుంటున్నారో అలాంటి వాళ్లే అసాంఘిక శక్తుల రూపంలో ఆధారాలు లేని వినతి పత్రాలతో ప్రభుత్వ కార్యాలయాల సమాచారాన్ని కావాలంటూ ఆర్జీలు పెట్టుకుంటున్నారని గుర్తు చేశారు.సమాచార హక్కు చట్టం నిజాయితీపరులకు ఎంతైతే సహాయ పడగలదో అవినీతిపరులను అక్రమార్కులను అంతే స్థాయిలో నిలదీయగలదనేది స్పష్టంగా తెలుసుకుందన్నారు.ఎంతటి దుర్మార్గాలనైనా ప్రయోగాత్మకంగా బయట పెట్టగల శక్తివంతమైన ఆయుధం సమాచార హక్కు చట్టమేనని అట్టి ఆర్టిఐ ప్రజల హక్కులను కాపాడడం కోసం ఉన్నత స్థాయిలో ఉపయోగపడగలదని భావిస్తున్నామన్నారు.ఏ రాష్ట్రంలో చూసిన ప్రధాన కుంభకోణాలన్నీ సమాచార హక్కు చట్టం వెలుగులోనికి తెచ్చిన వేనంటూ అంతటి అద్భుతమైన సమాచారాలను అందించేందుకు పూర్తి స్థాయిలో ఉపయోగపడుతున్న సమాచార హక్కు చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.

**ఆర్టిఐపై అవగాహనలు పెంచాలి.. తప్పుడు వినతులపై చర్యలు ఉండాలి..**

సమాచార హక్కు చట్టంతో తమాషాలాడితే జీవితం మొత్తం కోల్పోయేలా చేస్తుందని హెచ్చరించారు.ఏ శాఖలలోనైన సమాచారం కోసం పెట్టుకోబడుతున్న వినతి పత్రాలకు సరైన చిరునామాలను మెయిల్ ఐడి లను ఆధార్ కార్డులను ఫోన్ నెంబర్లను స్పష్టంగా తెలియజేస్తేనే గాని లేదంటే అకారణంగా నమోదు చేయబడుతున్న వినతి పత్రాలను రద్దు చేస్తుండడమే కాకుండా సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగ పరుస్తున్నందుకుగాను కఠినంగా శిక్షించాలన్నారు.ప్రభుత్వ వ్యవస్థలలో జరుగుతున్న భయంకరమైన అవినీతి మోసాలను వెలుగులోనికి తీసుకురావడానికి ఆర్టిఐ చట్టం రక్షణ కవచం లాగా నిలుస్తుందని కితాబిచ్చారు. ఏ ప్రభుత్వ వ్యవస్థలో చూసిన అవినీతి మాత్రమే రాజమేలుతుందని అవినీతి సామ్రాజ్యాలను పీకటి వేళ్లదాక కూల్చి వేసేందుకు సమాచార హక్కు చట్టం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది అన్నారు.అవినీతి పెరిగిపోతున్న కొద్ది ప్రభుత్వ యంత్రాంగాలు నిర్వీర్యం అవుతుండగా ప్రభుత్వ వ్యవస్థలను రక్షించుకోవడానికి కొంతమంది నిస్వార్ధపరులు సమాచార హక్కు చట్టం ద్వారా అవినీతి అక్రమార్కుల వివరాలను కోరుతుండగా అదే సందర్భంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన వ్యక్తులు వాళ్ళ ఆధారాలను కనుమరుగు చేసి ప్రభుత్వ వ్యవస్థలను తప్పుతో పట్టియడమే కాకుండా ఆధారాలు దొరకనివ్వకుండా చేస్తున్న క్రమంలో భాగంగా వాళ్లు చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం అడ్రస్ లేని ఆర్టిఐలు వేస్తున్నారని హెచ్చరించారు.తప్పుడు ఆధారాలతో సమాచారాలను కోరుతున్న వ్యక్తులను బొక్కలో వేయాలన్నారు.ప్రభుత్వ వ్యవస్థలు నాశనం కావడానికి ముమ్మాటికి సమాచార హక్కు చట్టం దుర్వినియోగ పరచబడుతుండడమేనని హెచ్చరించారు.దేశవ్యాప్తంగా సమాచార హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగపరచుకోవడానికి జర్నలిస్టులు ప్రజాస్వామ్యవాదులు మేధావులు ప్రజాసంఘాలు ఎంతో ఆసక్తిని కనపరుస్తున్నాయని వాళ్లంతా పెట్టుకుంటున్న వినతి పత్రాల వల్ల కావలసినంత పరిజ్ఞానమే కాకుండా సంస్థల పైన అవినీతిపైన అక్రమాల పైన పూర్తి విశ్వాసంతో కూడిన సమాచారాన్ని సంపాదించుకోగలుగుతున్నారని అంతే స్థాయిలో సమస్యల పట్ల నిరంతరమైన పరిజ్ఞానాన్ని తెలుసుకోగలుగుతున్నామని పేర్కొన్నారు.సాధారణమైన వ్యక్తులను ధైర్యవంతులుగా చేసేది సమాచార హక్కు చట్టం మేనని అత్యంత సంపన్నులను, ఉన్నత అధికారులను,రిపోర్టు రోజుల్లో వాళ్ళ రూపురేఖలను మార్చేది సమాచార హక్కు చట్టం అంటూ గర్వపడ్డారు.ఏ ప్రభుత్వ కార్యాలయంలో చూసిన అవినీతిపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ వ్యవస్థల బలోపేతంపై,అభివృద్ధిపై ఏమాత్రం ఉండటం లేదని హెచ్చరించారు.తెలుగు రాష్ట్రాల్లో అన్ని విశ్వవిద్యాలయాలలో విద్యార్థులకు సంబంధించిన సొమ్మును నిలువునా దోచుకున్న వ్యక్తులను పూర్తిస్థాయిలో శిక్షించాలని అలాంటి వాళ్ళ ఆగడాలను ఎప్పటికప్పుడు నియంత్రించడానికి సమాచార హక్కు చట్టం తోడుగా ఉంటుందని తెలియజేశారు.సమాచార హక్కు చట్టంపై ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేకమైన అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగపరచుకుంటున్న వ్యక్తులను అభినందించాలని దుర్వినియోగపరుస్తున్న వ్యక్తులను శిక్షించాలని ప్రత్యక్షంగా హెచ్చరించారు.అన్నిటికన్నా ప్రధానంగా అవినీతికి పాల్పడిన వ్యక్తులను కాపాడేందుకు ప్రతి అధికార యంత్రాంగం తీవ్రస్థాయిలో కృషి చేస్తుందని వాళ్లందరి నుండి ప్రభుత్వ వ్యవస్థలను కాపాడుకోగలగాలంటే సమాచార హక్కు చట్టాన్ని పరిరక్షించుకోవాలన్నారు.సమాచార హక్కు చట్టాన్ని రక్షించుకోవడం కోసం ప్రభుత్వం మాత్రమే బాధ్యతగా ఉంటుండగా సమాజంలో బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరూ అవినీతి దుర్మార్గాలకు పాల్పడుతున్న వ్యక్తుల చేతిలో నుండి సమాచార హక్కు చట్టాన్ని రక్షించుకొని తీరాలన్నారు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన నోడల్ అధికారులు సమాచార హక్కు ఆధారంగా నమోదు చేయబడుతున్న వినతి పత్రాలను వినతి పత్రాలు సమర్పిస్తున్న వ్యక్తులను వాళ్ళ ఆధారాలను పసిగడుతూ తప్పుడు అడ్రస్సులతో సమాచారం కోరుతున్న వ్యక్తులను,మొబైల్ నెంబర్స్ లేకుండా మెయిల్ ఐడిలు లేకుండా ప్రభుత్వ వ్యవస్థలను అస్థగతం చేయడం కోసం తప్పులకు పాల్పడుతున్న వ్యక్తులను సమాజం చూస్తుండగా శిక్షించాలని కోరారు.

# ప్రశ్నపత్రాల లీకేజీలకు కారకులను కఠినంగా శిక్షించాలి

**అప్పట్లో గ్లోబరీనాపై చర్యలు తీసుకోకపోవడంతో సమస్య**
**గ్లోబరీనా అక్రమాలు సీబీఎస్ఈకీ విస్తరించాయి**
**కేసీఆర్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు**
**ఇకనుంచి సకాలంలో ఫీజుల చెల్లింపునకు చర్యలు**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి**

**న్యూఢిల్లీ,జూలై28(జై భీమ్ న్యూస్):**

ప్రశ్నపత్రాలలీకేజీలకు కారణమైన వాళ్లను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించినప్పుడు పెద్దగా సమస్యలు లేవని, ఆఫ్‌లైన్‌లో నిర్వహించినప్పుడే సమస్యలు వస్తున్నాయన్నారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకుండానే దేశంలో కోచింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, అవి ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడానికి వేదికలుగా మారుతు న్నాయని సీఎం విమర్శించారు. ఈ విషయంలోజాతీయస్థాయిలో ఒక విధానాన్ని రూపొందించాల్సిన అవసరమున్నదని సీఎం అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీల మీద ఆధిపత్యం చెలాయించాలనే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని సీఎం సూచించారు. విద్యను వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉంటుందని, ఈ అంశంపై పార్లమెంట్ చర్చ జరగాల్సి ఉందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపైమాట్లాడతారని సీఎం తెలిపారు. ప్రశ్నా పత్రాలలీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని చూసి తర్వాత రాష్ట్రంలో ఏం చేయాలనేదిచూస్తామని సీఎం ఒక ప్రశ్నకుబదులిచ్చారు. యూపీఎస్సీ విధానంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టడంతోనే తాము పారదర్శకంగా పరీక్షలను నిర్వహించామని సీఎం తెలిపారు. విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా, వారికి నమ్మకం, విశ్వాసం కలిగించేలా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఎం చెప్పారు. గ్లోబరీనావటి సంస్థలు నాడు అక్రమాలకు పాల్పడినా గత ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో వాళ్లు సీబీఎస్ఈ పరీక్షలవరకు విస్తరించి, వాటిని గందరగోళంచేశారని సీఎం విమర్శించారు. ఇలాంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి పనులవిషయంలో సమస్యలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలోపరిస్థితుల పరి శీలనకు క్షేత్రస్థాయి పర్యటనకు రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించినట్లు సీఎం తెలిపారు. ఫీజురీయింబర్స్‌మెంట్ కు సంబంధించి కేసీఆర్ ప్రభుత్వం రూ.8వేల కోట్లను బకాయిలను పెట్టి పోయిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎలాంటి వసతులు లేకుండా, దొంగ లెక్కలు చూపించి ఫీజు రీయింబర్స్‌మెంట్ కొట్టేయాలనుకునే సంస్థలమీద విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ సాగుతోందని సీఎం తెలిపారు. సక్రమంగా ఉన్న వాళ్లకు బకాయిలుచెల్లిస్తామని ఓ ప్రశ్నకు సీఎం బదులిచ్చారు. కేసీఆర్ పెట్టిన బకాయిలే తమకు భారంగా మారాయన్నారు. తాము ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నట్లుగా, మా ప్రభుత్వం కారణమన్నట్లుగా బీఆర్ఎస్ భ్రమలు కల్పించే ప్రయత్నం చేస్తోందని, దానికి బీజేపీవంతపాడుతోందని సీఎం మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు బకాయిలపై బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఎందుకు మాట్లాడడం లేదని సీఎం ప్రశ్నించారు. కూటమిప్రభుత్వం ఉన్న ఏపీలో 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయించిన తర్వాత తెలంగాణలో డిమాండ్ చేస్తే బాగుంటుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రామచందర్‌రావు, ఆర్.కృష్ణయ్యలకు సూచిస్తున్ ట్లు సీఎం తెలిపారు. గత ప్రభుత్వం బకాయిలే తమకు భారంగా మారాయని, అయినా అన్ని సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని సీఎం అన్నారు. భవిష్యత్తులో ఏ సంవత్సరానికి సంబంధించిన ఫీజుల మొత్తం అదే సంవత్సరంలో పూర్తిగా చెల్లిస్తామని, అడ్వాన్స్‌డ్‌గా బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రూ.2,200 నుంచి రూ.2,400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కుఅవసరమవుతాయని సీఎం అన్నారు. క్రమంతప్పకుండా వాటిని చెల్లించేందుకు తమప్రభుత్వం ప్రణాళికలు రచించుకుందని, భవిష్యత్తులో ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య రాష్ట్రంలో ఉండదని సీఎం స్పష్టం చేశారు.



# రవీంద్రభారతిలో ఘనంగా 'గునుగుపూలు' ఆత్మకథ ఆవిష్కరణ

**సాహితీవేత్తలు, మేధావులు, మీడియా ప్రతినిధుల సమక్షంలో విజయవంతమైన కార్యక్రమం**
**జై భీమ్ సంస్థల ఫౌండర్ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ప్రశంసలు**

**హైద్రాబాద్, 28 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రముఖ రచయిత్రి జూపాక సుభద్ర రచించిన ఆత్మకథ "గునుగుపూలు" పుస్తకావిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి సాహితీవేత్తలు, కవులు, రచయితలు, సామాజిక ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు, మీడియా ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి కృపాకర్ మాదిగ స్వాగతం పలకగా, కేంద్ర సాహిత్య యువ పురస్కార గ్రహీత డా. పసునూరి రవీందర్ అధ్యక్షత వహించారు. 1978 బెల్లంపల్లి కాల్పుల బాధితురాలు దుర్గక్క "గునుగుపూలు" పుస్తకాన్ని ఆవిష్కరించగా, తొలి ప్రతిని తెలంగాణ దక్కలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బాణాల సాలమ్మ అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ "గునుగుపూలు" ఆత్మకథ తెలంగాణ సాహిత్య చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. అట్టడుగు వర్గాల జీవితాలు, సామాజిక పోరాటాలు, రచయిత్రి అనుభవాలను హృద్యంగా ప్రతిబింబించిన ఈ గ్రంథం భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డా. అంబటి సురేంద్రరాజు, తాడి ప్రకాష్, ఎన్. వేణుగోపాల్, కవి సిద్ధార్థ, డా. గుఱ్ఱం సీతారాములు, డా. దాసరి శ్రీనివాస్, డా. గాదె వెంకటేష్, విమలక్క బృందం, జాజుల గౌరి, డా. తాళ్లపల్లి యాకమ్మ, డా. కోట విజయ, డా. మారోజు దేవేంద్ర, డా. పొన్నాల బాలయ్య, డా. సిద్దెంకి




యాదగిరి తదితర ప్రముఖులు పాల్గొని రచయిత్రిని అభినందించారు. వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు, పాత్రికేయులు, సాహిత్యాభిమానులు, ప్రజా సంఘాల నాయకులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. జై భీమ్ టీవీ తరపున జై భీమ్ సంస్థల ఫౌండర్ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ హాజరై రచయిత్రి జూపాక సుభద్రకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ, "గునుగుపూలు" ఆత్మకథ అట్టడుగు వర్గాల జీవిత పోరాటాలు, ఆత్మగౌరవం, సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబించే అరుదైన గ్రంథమని కొనియాడారు. వ్యక్తిగత జీవిత అనుభవాలను సమాజ చరిత్రతో ముడిపెట్టి రచయిత్రి ఆవిష్కరించిన తీరు ప్రతి పాఠకుడిని ఆలోచింపజేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సాహిత్యంలో దళిత, బహుజన జీవిత వాస్తవాలను సజీవంగా ఆవిష్కరించిన ఈ గ్రంథం భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. సాహిత్యం సామాజిక మార్పుకు శక్తివంతమైన ఆయుధమని, ఇటువంటి విలువైన రచనలను ప్రతి ఒక్కరూ చదివి సమాజాన్ని మరింత లోతుగా అర్థం చేసుకోవాలని సూచించారు. రచయిత్రి జూపాక సుభద్రకు అభినందనలు తెలియజేస్తూ, ఆమె కలం నుంచి మరిన్ని విలువైన రచనలు వెలువడాలని ఆకాంక్షించారు. సమాజానికి దిశానిర్దేశం చేసే రచయితలను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు కృపాకర్ మాదిగతో పాటు విచ్చేసిన సాహితీవేత్తలు, మేధావులు, మీడియా ప్రతినిధులను డాక్టర్ బరిగెల శివ అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సాహితీ మిత్రులు, బంధుమిత్రులు, అభిమానులు, మీడియా ప్రతినిధులందరికీ రచయిత్రి జూపాక సుభద్ర, కృపాకర్ మాదిగ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పేర్లు ప్రస్తావించలేకపోయిన వందలాది మంది అభిమానులు, సాహిత్య మిత్రులు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నెరేళ్ల బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం: కల్వకుంట్ల కవిత

**నెరేళ్ల, 28 సిరిసిల్ల, జూలై 2026(జై భీమ్ న్యూస్)**





నెరేళ్లలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు గతంలో జరిగిన పోలీసుల థర్డ్ డిగ్రీ దాష్టీకం తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ ఘటనలో మృతి చెందిన గంధం గోపాల్ కుటుంబ సభ్యులను మంగళవారం ఆమె పరామర్శించారు. అనంతరం బాధితుడు బానయ్య నివాసానికి వెళ్లి హరీశ్ సహా ఇతర బాధితులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, నెరేళ్ల ఘటన జరిగిన సమయంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంలో తాను కూడా భాగస్వామిగా ఉన్నందుకు సిగ్గుతో తలదించుకుని బాధితులకు క్షమాపణ చెబుతున్నానని అన్నారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఘటన జరిగి దాదాపు తొమ్మిదేళ్లు గడిచినా దాష్టీకానికి పాల్పడిన పోలీసులపై, ధనదాహంతో పేదల ప్రాణాలు తీసిన వారిపై ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోలేదని ఆమె ప్రశ్నించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గంధం గోపాల్ కుటుంబంతో పాటు నెరేళ్ల బాధితులందరికీ రూ. 1 కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ నెరేళ్ల బాధితులకు న్యాయం చేయడంలో ఎందుకు ముందుకు రావడం లేదని కవిత ప్రశ్నించారు. జాతీయ ఎస్సీ కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలని కోరారు. మానవ హక్కుల కమిషన్ సూచనలు వచ్చినప్పటికీ పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని, దోషులైన పోలీసులపై చర్యలు తీసుకున్నప్పుడే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కావని అన్నారు. నెరేళ్ల ఘటనపై రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు మానవత్వంతో స్పందించి బాధితులకు అండగా నిలవాలని కవిత పిలుపునిచ్చారు. అవసరమైతే బాధితులతో కలిసి ఢిల్లీ వరకు వెళ్లి న్యాయం కోసం పోరాడతామని తెలిపారు. తెలంగాణ రక్షణ సేన పేరుకు తగ్గట్టుగానే తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# విధి నిర్వహణలో గాయపడిన కానిస్టేబుళ్లను పరామర్శించిన సీపీ సజ్జనర్

**హైద్రాబాద్, 28 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

విధి నిర్వహణలో డ్రగ్స్ తనిఖీల సందర్భంగా గాయపడిన హెచ్-న్యూ కానిస్టేబుళ్లు ఎన్. మహేందర్ యాదవ్, ఎం. వంశీధర్‌లను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ మంగళవారం పరామర్శించారు. లంగర్‌హౌజ్, ప్రశాంత్‌నగర్‌లోని వారి నివాసాలకు వెళ్లిన సీపీ, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో కానిస్టేబుళ్లు ప్రదర్శించిన ధైర్యసాహసాలను సీపీ అభినందించారు. పోలీసు శాఖ తమ సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎలాంటి పరిస్థితుల్లోనూ అధైర్యపడాల్సిన అవసరం లేదని వారికి భరోసా కల్పించారు. ఈ పరామర్శలో టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ పాల్గొన్నారు. కాగా, ఈ నెల 26న ఆబిడ్స్ తిలక్‌రోడ్డు ప్రాంతంలో డ్రగ్స్ సమాచారంతో హెచ్-న్యూ బృందం తనిఖీలు నిర్వహిస్తుండగా, నీలిరంగు బలేనో కారు (టీజీ 12 8766) డ్రైవర్ పోలీసుల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో వాహనాన్ని వేగంగా రివర్స్ చేస్తూ విధుల్లో ఉన్న పోలీసులపైకి దూసుకొచ్చాడు. ఈ ఘటనలో కానిస్టేబుల్ మహేందర్ యాదవ్ కాలిపై కారు చక్రం వెళ్లడంతో తీవ్ర గాయాలు కాగా, మరో కానిస్టేబుల్ వంశీధర్ కూడా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు కానిస్టేబుళ్లు సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇటీవల డిశ్చార్జ్ అయ్యి ఇళ్లకు చేరుకున్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై ప్రాణాంతక దాడికి పాల్పడి పరారైన కారు డ్రైవర్‌పై ఆబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు హైదరాబాద్ నగర పోలీసులు వెల్లడించారు.



# తెలంగాణలో ఏరోస్పేస్, స్టార్టప్‌లకు అనుకూల వాతావరణం

**స్కైరూట్ వ్యవస్థాపకులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ**



**ఢిల్లీ, 28 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

అత్యాధునిక సాంకేతిక పరిశ్రమలు, స్టార్టప్‌ల ఏర్పాటుకు తెలంగాణలో అనుకూల వాతావరణం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. స్కైరూట్ ఏరోస్పేస్ సహ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) పవన్ కె. చందన, సహ వ్యవస్థాపకుడు, ముఖ్య నిర్వహణ అధికారి (సీఓఓ) భరత్ డాకా మంగళవారం ఢిల్లీలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన భారతదేశపు తొలి ప్రైవేట్ ఆర్బిటల్-క్లాస్ ప్రయోగ వాహనం విక్రమ్-1 విజయవంతమైన ప్రయోగంపై వారు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఘనతతో అమెరికా, చైనా తర్వాత ప్రైవేట్ రంగం ద్వారా ఆర్బిటల్ ప్రయోగ సామర్థ్యాన్ని సాధించిన ప్రపంచంలోని మూడో దేశంగా భారత్ నిలిచిందని తెలిపారు. సమావేశంలో తెలంగాణలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, అంతరిక్ష సాంకేతిక రంగాల పురోగతి, ఆవిష్కరణలు, అధునాతన తయారీ, పరిశోధన-అభివృద్ధి (ఆర్ అండ్ డీ), ప్రభుత్వం--ప్రైవేట్ అంతరిక్ష పరిశ్రమల మధ్య సహకార అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. స్కైరూట్ వ్యవస్థాపకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందిస్తూ, వారు సాధించిన విజయం భారత అంతరిక్ష రంగానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజయం దేశాన్ని ప్రపంచ అంతరిక్ష రంగంలో మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుందని ప్రశంసించారు. అలాగే తెలంగాణను ఏరోస్పేస్, స్పేస్‌టెక్, అధునాతన సాంకేతిక పరిశ్రమలకు ప్రముఖ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల ప్రోత్సాహం అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# మానవత్వం చాటిన ఆర్టీసీ సిబ్బంది... మైనర్ బాలిక సురక్షితం



**హైద్రాబాద్, 28 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్‌లో ఆర్టీసీ సిబ్బంది అప్రమత్తత, సమయస్ఫూర్తితో ఓ మైనర్ విద్యార్థిని ప్రాణాపాయం నుంచి సురక్షితంగా బయటపడిన ఘటన చోటుచేసుకుంది. పటాన్‌చెరు నుంచి బయలుదేరిన ఆర్టీసీ బస్సు నం. 218లో ప్రయాణిస్తున్న ఓ బాలిక అనుమానాస్పదంగా కనిపించడంతో కండక్టర్ శేఖర్ అప్రమత్తమయ్యారు. కేవలం ?10 నోటుతో, చెప్పులు లేకుండా బస్సు ఎక్కిన బాలిక ప్రవర్తనపై అనుమానం రావడంతో వెంటనే డ్రైవర్ జె.ఎస్. కుమార్‌కు సమాచారం అందించి, ఇద్దరూ ప్రయాణమంతా ఆమె కదలికలపై నిశితంగా నిఘా ఉంచారు. ప్రయాణ సమయంలో సహ ప్రయాణికుడి మొబైల్ ఫోన్‌తో బాలిక చేసిన కాల్ ఆధారంగా ఆమె తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిగా గుర్తించారు. కొద్దిసేపటికే కదులుతున్న బస్సు నుంచి దూకేందుకు బాలిక ప్రయత్నించగా, అప్రమత్తమైన ప్రయాణికులు, కండక్టర్, డ్రైవర్ వెంటనే స్పందించి ఆమెను అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. అనంతరం బాలికను సురక్షితంగా సైఫాబాద్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు ఆమెను తమ సంరక్షణలోకి తీసుకుని తల్లిదండ్రులకు సమాచారం అందించి తదుపరి చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో ఆర్టీసీ కండక్టర్ శేఖర్, డ్రైవర్ జె.ఎస్. కుమార్ చూపిన అప్రమత్తత, బాధ్యతాయుతమైన విధి నిర్వహణ, మానవత్వం వల్ల ఒక మైనర్ బాలిక ప్రాణాలు కాపాడబడ్డాయి. వారి సేవా దృక్పథాన్ని ప్రయాణికులు, ప్రజలు అభినందిస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

# రాజకీయ నైతికతకు ప్రతీక జైపాల్ రెడ్డి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**న్యూఢిల్లీ,జూలై28(జై భీమ్ న్యూస్):**

రాజకీయాల్లో నైతికతకు ప్రతీక కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డి అనిముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్ రెడ్డివర్ధంతిని పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆయనచిత్రపటానికిపూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థి నాయకునిగాప్రస్థానం ప్రారంభించిన జైపాల్ రెడ్డి తన తుది శ్వాస వరకువిలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని సీఎం పేర్కొన్నారు. తనవిషయపరిజ్ఞానం, వాగ్ధాటితో అటు ప్రజలు, ఇటు పార్లమెంట్‌లోతనదైన ముద్ర వేసిన ఘనత జైపాల్ రెడ్డిదని సీఎం తెలిపారు. ఆయన ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తుందని సీఎం తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడుమహేష్ గౌడ్, కాంగ్రెస్ నేతలు రోహిణ్ రెడ్డి, తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు.


# ట్రోల్స్‌ను అస్సలు పట్టించుకోవద్దు

**అభిమానులకు అల్లు అర్జున్ సూచన**



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన అభిమానులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ శౌర్య భవన్‌లో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 600 మందికి పైగా అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అల్లు అర్జున్, సోషల్ మీడియాలో నిత్యం ఎదురయ్యే అనవసరపు ట్రోల్స్, నెగెటివిటీపై తీవ్రంగా స్పందించారు. నెట్టింట జరిగే దుష్ప్రచారాలను, అనవసర వివాదాలను అస్సలు పట్టించుకోవద్దని, వాటికి ఎలాంటి స్పందన ఇవ్వకుండా సంయమనం పాటించాలని తన అభిమానులకు ఆయన హితవు పలికారు. అభిమానులందరూ సానుకూల ధోరణితో ముందుకు సాగాలని, తమ సమయాన్ని, శక్తిని మంచి పనులకే వెచ్చించాలని బన్నీ ఈ వేదికగా సందేశమిచ్చారు. అభిమానుల ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన, వారితో కలిసి ఫోటోలు దిగుతూ సందడి చేశారు. సినిమాల విషయానికి వస్తే.. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీతో రాకా సినిమా చేస్తున్నాడు ఈ చిత్రంలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. కళనిధి మారాన్ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం అనంతరం లోకేష్ కనగరాజ్‌తో సినిమా చేయబోతున్నాడు బన్నీ.

# బట్వారా 1947 ట్రైలర్ విడుదల




బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా 'బట్వారా 1947' నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే భావోద్వేగభరిత చిత్రంగా ఈ చిత్రం రాబోతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

# డిఫరెంట్ లవ్ స్టోరీ..

## చెన్నై లవ్ స్టోరీపై నాగచైతన్య

తనకు ప్రేమకథలంటే ఇష్టమన్నారు నటుడు నాగ చైతన్య. కొవిడ్ తర్వాత లవ్‌స్టోరీలు తెరకెక్కట్లేదని తాను బాధపడినట్లు చెప్పారు. కిరణ్ అబ్బవరం హీరోగా వచ్చిన తాజా చిత్రం 'చెన్నైలవ్ స్టోరీ'. ఈ సినిమా ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడంతో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నాగచైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొవిడ్ తర్వాత ప్రేమకథలు రావట్లేదని భయపడ్డా. ప్రేక్షకులు థియేటర్‌లకు వెళ్తారా.. ప్రేమకథలు చూస్తారా? అని అనుకున్నాను. ఇప్పుడు మళ్లీ ఆ ట్రెండ్ ప్రారంభమైంది. 'చెన్నై లవ్‌స్టోరీ'తో మంచి ప్రేమకథను అందించారు. ఇప్పటి వరకూ ఇద్దరు ప్రేమించుకోవడం పెళ్లి చేసుకోవడం ఇలాంటి కథలే చూశాం. కానీ, బ్రేకప్ ప్రేమకథ ఎలా ఉంటుందనేది ఇందులో చూపించారు. ఇప్పటి తరానికి బాగా కనెక్ట్ అయ్యే కథ ఇది. ఇలాంటి స్టోరీలు రావాలని ఎంతో ఎదురుచూశా. ఈ చిత్రం చూసిన తర్వాత చాలా ఆనందించా' అని నాగచైతన్య అన్నారు. సాయి రాజేశ్ ఈ కథను చాలా గొప్పగా రాశారని ప్రశంసించారు. కిరణ్ అబ్బవరం ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చారని నాగచైతన్య అన్నారు. 'క' సినిమా ఈవెంట్‌లో కిరణ్ స్పీచ్ విని తాను ఎంతో బాధపడినట్లు చెప్పారు. సినిమా కోసం కిరణ్ ఎంతో కష్టపడతాడని తెలిపారు. శ్రీ గౌరీ ప్రియ కెరీర్‌లో ఈ సినిమా ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. ఈ చిత్రబృందమంతా ఎంతో కష్టపడి వర్క్ చేసిందని.. కొత్త వాళ్లను ప్రోత్సహించడంలో నిర్మాత ఎస్‌కేఎన్, దర్శకుడు సాయి రాజేశ్ ఎప్పుడు ముందుంటారని తెలిపారు. ఒక సినిమా పోస్టర్ మీద కలెక్షన్‌లు వేయడం కంటే ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకోవడం నిజమైన విజయమని నాగచైతన్య అన్నారు.




# రిజర్వేషన్లపై తన పేరుతో తప్పుడు ప్రచారాలు

**వాటిని నమ్మవద్దని కోరిన నటి శిల్పాశెట్టి**

రిజర్వేషన్ల అంశంపై తన పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టులు పూర్తిగా అబద్ధమని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని నటి శిల్పా శెట్టి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. తన పేరును ఉపయోగిస్తూ కొందరు కావాలని నిందలు వేస్తున్నారని, అది పూర్తిగా కల్పితమైన వార్త అని స్పష్టం చేశారు. నా పేరును ఉపయోగిస్తూ రిజర్వేషన్లపై వైరల్ అవుతున్న తప్పుడు ప్రకటనలు చూసి తీవ్ర షాక్‌కు గురయ్యాను. ఇది పూర్తిగా కల్పితం మరియు దుర్బుద్ధితో కూడిన చెత్త ప్రచారం. ఇలాంటి ఫేక్ న్యూస్‌ను ఎవరూ నమ్మకండి అంటూ శిల్పా రాసుకొచ్చింది. రిజర్వేషన్ వ్యవస్థను ఉద్దేశించి వైద్యులు, కులాల ఆధారంగా రోగులకు చికిత్స చేయాలంటూ శిల్పా శెట్టి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ పెట్టినట్లుగా ఒక స్క్రీన్‌షాట్ నెట్టింట తీవ్ర కలకలం రేపింది. అయితే ఈ వివాదం ముదరకముందే శిల్పా స్పందించి ఆ వార్తలకు తెరదించింది. ఇక సినిమాల విషయానికొస్తే, శిల్పా శెట్టి ఇటీవల ధ్రువ సర్జా, సంజయ్ దత్, రవిచంద్రన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'కేడీ: ది డెవిల్' అనే కన్నడ చిత్రంలో కనిపించారు. ప్రస్తుతం ఆమె 'మా హై నా' అనే ప్రముఖ రియాలిటీ కుకింగ్ షోకి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు.

# ప్యారడైజ్ స్పెషల్ సాంగ్ కోసం కీర్తి సురేశ్?



నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం ది ప్యారడైజ్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన ఓ వార్త ఇప్పుడు ఫిలింనగర్‌లో చర్చనీయాంశంగా మారింది. తాజా ప్రచారం ప్రకారం, ఈ చిత్రంలో ఉండే ఓ హై-వోల్టేజ్ మాస్ స్పెషల్ సాంగ్ కోసం జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేష్‌ను తీసుకోవాలని మేకర్స్ ఆలోచిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇప్పటివరకు చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ ప్రచారం నిజమైతే నాని, కీర్తి సురేష్ కాంబినేషన్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'నేను లోకల్' మంచి విజయాన్ని అందుకుంది. అనంతరం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన దసరాస లోనూ ఈ జంట మరోసారి ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసింది. ఇప్పుడు అదే దర్శకుడు తెరకెక్కిస్తున్న ది ప్యారడైజ్ లో కీర్తి సురేష్ ప్రత్యేక గీతంలో కనిపించే అవకాశం ఉందనే వార్త అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా అనిరుధ్ రవిచందర్ పని చేస్తున్నారు. ఇప్పటికే ఆయన అందించిన పాటలు దేశవ్యాప్తంగా భారీ ఆదరణ పొందుతున్నాయి. ఒకవేళ కీర్తి సురేష్ స్పెషల్ సాంగ్‌లో కనిపిస్తే, అనిరుధ్ మాస్ బీట్‌కు ఆమె డ్యాన్స్ మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే అవకాశముందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కీర్తి సురేష్ తెలుగు ప్రేక్షకులకు 'నేను శైలజ' సినిమాతో పరిచయమయ్యారు. తొలి చిత్రంతోనే తన సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె, తర్వాత మహానటి లో సావిత్రి పాత్రను అద్భుతంగా పోషించి జాతీయ ఉత్తమ నటి అవార్డును అందుకున్నారు. ఆ తర్వాత 'సర్కారు వారి పాట', 'భోళా శంకర్' వంటి పెద్ద చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కమర్షియల్ చిత్రాలతో పాటు నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను కూడా సమానంగా ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం కీర్తి సురేష్ పలు క్రేజీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. విజయ్ దేవరకొండ సరసన తెరకెక్కుతున్న 'రౌడీ జనార్దన్' చిత్రంతో పాటు, దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందిస్తున్న వెంకటేష్,కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్ చిత్రంలో కూడా ఆమె కథానాయికగా నటిస్తున్నారు. ఈ క్రమంలో ది ప్యారడైజ్ లో స్పెషల్ సాంగ్ చేసే అవకాశం ఉందనే ప్రచారం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM